@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
హైదరాబాద్
శనివారం 19 జూలై 2025
సంపుటి : 1
సంచిక : 3
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
9515342857, 8919771016

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# క్రెడిట్ వార్ షురూ



- ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి.
- ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది
- ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది
- ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.
- గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

హైదరాబాద్

తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్..లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర.. - మిగతా3లో



## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

- సీఎం సిద్ధూ కీలక నిర్ణయం
- పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.
- నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయి
- ఈ విషయాన్ని సుర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!

- పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి
- మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి.



## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

- ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.
- దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటా



## రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్నాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ జరగాల్సి ఉంది
- "ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది
- ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది.

నాగార్జునసాగర్

రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ - మిగతా3లో

## పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?

- అక్కున చేర్చుకున్న పాలమూరుకు కేసీఆర్ చేసిందేమిటి?
- అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు
- జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు
- వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు
- అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు.



కొల్లాపూర్

తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రం లో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. "పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి? శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా - మిగతా3లో

## నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు

- తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్
- మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి.
- ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు
- కొద్దిగా నీకు కూడా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి
- ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..?
- మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి.



ఖమ్మం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు రేవంత్ రెడ్డి ఫీలవుతున్నాడు.. తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు. తిప్పి తిప్పి కొడితే నువ్వు మూడు ఫీట్లు లేవు. నువ్వేదో పెద్ద పోటుగాడిలాగా మూడు ఫీట్లు అని డైలాగులు. మనది మనం మరిచిపోతే ఎట్ల. కొంచెం ఎత్తు కుర్చీలో కూర్చోగానే అంత టెంపర్ వస్తదా..? కొద్దిగా నీకు కూడా - మిగతా3లో



## యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ

- "తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు
- కేంద్రం ఎన్ని సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు
- కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది

# కులాలను ప్రక్కన పెట్టి బీసీలుగా ఉద్యమించాలి

## మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

**హన్మకొండ,మీ వార్త ప్రతినిధి ,జులై 18**

బీసీలు నాది పెద్ద కులం నీది చిన్న కులం అని కులాల వారీగా విడిపోకుండా ఒక తాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వన్నాల శ్రీరాములు అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రజా ఆరోగ్య మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, ప్రముఖ న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సును ఈ నెల 20న హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్ లో ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ సౌజన్యంతో జన అధికార సమితి ఏర్పాటు చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారి సమ్మారావు,వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకట రమణ,జన అధికార సమితి రాజకీయ విశ్లేషకులు తిరునగరి శేషు,బీసీ ఇంటిలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ లు శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి ఓబీసీలకు రిజర్వేషన్ల ప్రక్రియలో జరుగుతున్న అన్యాయాలను,హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల పనితీరును ఎండగడుతూ సర్వీస్లో ఉన్న ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీల పోరుబాట పుస్తకంలోని అంశాలను ప్రతి బీసీ వంటపట్టించుకోవాలని సూచించారు.వెనుకబడిన తరగతులకు చెందిన జాతులు కులాలుగా విడిపోవడం మూలంగా మైనారిటీలుగా అగ్ర కులాలు రాజ్యాధికారం చెలాయిస్తున్నారని వన్నాల ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కులాలను ప్రక్కన పెట్టి బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి పోరుబాట పట్టాలని,తద్వారా ఓసీలు ప్రక్కకు నెట్టివేయబడతారని వన్నాల వివరించారు. ఎవరిపై యుద్ధం చేయాల్సిన అవసరం లేదని,కేవలం మన ఓట్లు మనం వేసుకుని సత్తా చాటాలని వన్నాల పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని,తద్వారా 60 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరని అన్యాయం చేస్తున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు ఆరోపించారు.మనమెంతో మనకంతా రిజర్వేషన్లు సాధించుకోవడానికి బీసీలు పోరుబాట పట్టాలని సాంబారి సమ్మారావు పిలుపు నిచ్చారు.గత 77 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధి,సామాజిక,రాజకీయ రంగాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదని సాంబారి ఆవేదన వ్యక్తం చేశారు.5 శాతం ఉన్న అగ్ర కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించుకొని లబ్ధి పొందుతున్నారని, ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాంగ బద్ధంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించారని,కేవలం బీసీలకు మాత్రమే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించబడలేదని సాంబారి సమ్మారావు విస్మయం వ్యక్తం చేశారు. భావితరాలను దృష్టిలో పెట్టుకొని బీసీ జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో రిజర్వేషన్లు సాధించడానికి ఉద్యమాలు చేపట్టాలని సాంబారి సమ్మారావు కోరారు.తమకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలను మేల్కొల్పడానికి ఐఏఎస్ అధికారి రచించిన ఓబీసీల పోరుబాట ఒక దిక్సూచిగా నిలువనుందని సాంబారి సమ్మారావు అభిప్రాయపడ్డారు.మధ్యప్రదేశ్ రాష్ట్ర క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి బీసీ హక్కుల పరిరక్షణ పడుతున్న తాపత్రయం సామాన్యమైనది కాదని సామాజిక రాజకీయ విశ్లేషకులు తిరునగరి శేషు కొనియాడారు.ఈ నెల 20 న తలపెట్టిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సు బీసీ మేధావుల,ఉద్యోగులు, డాక్టర్లు, లాయర్లు, విద్యార్థులు పాల్గొనాలని వ్యాక్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకట రమణ కోరారు. వెనకబడిన జాతులను ఏకం చేయడానికి అనేక వేదికలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయని,బీసీలు అందరూ ఆయా వేదికలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని బీసీ ఇంటిలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నుండి బీసీ నినాదానికి శ్రీకారం చుట్టాలని,రాజ్యాధికారం మన చేతిలో ఉంటే మన జాతులకు కోల్పోయిన హక్కులు పరిరక్షించబడతాయని కూరపాటి అభిప్రాయపడ్డారు.బీసీ కులాలు ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఐక్యతను చాటాలని కూరపాటి పిలుపు నిచ్చారు.బీసీలలో అంతర్గతంగా మసలుతున్న బీసీ వాదానికి పదును పెట్టడానికే బీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సు ఏర్పాటు చేశామని, విద్యార్థి మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కూరపాటి కోరారు.ఈ పాత్రికేయుల సమావేశానికి ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో జన అధికార సమితి ప్రతినిధి సంపత్ పాల్గొన్నారు.




# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్
# ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్లో ప్రెస్ మీట్

- రాష్ట్రంలో గురుకులాల విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలు ..
- ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు
- ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో కొత్త నిబంధన పేరుతో పాలిటెక్నిక్ విద్యార్థులను విద్యనుకు దూరం చేసే కుట్ర పన్నుతున్నది ఈ ప్రభుత్వం
- కేయూ భూముల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- కాళోజి నారాయణ హెల్త్ యూనివర్సిటీని వెంటనే ప్రక్షాళన చేయాలి

**మీ వార్త ప్రతినిధి ,జులై 18**

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు గారు గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థ ఆగం చేస్తూ మరియు రాష్ట్ర నీ అప్పుల పాలు చేసింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అలాగే కొనసాగిస్తుంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుంది. ఆర్థిక సంమాచిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం పాలకుల నిర్లక్ష్యం స్వార్థపూరిత ఆలోచనలతో ఆర్థిక సంక్షోభంలో సతమతమవుతున్నారు పేద బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లో సమస్యలు తో నరక కుపలగా మారుతున్నాయి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న విద్యార్థుల సమస్యల పక్షాన ఉద్యమిస్తున్నది ఏబీవీపీ ఇతర రాష్ట్రాల్లో విద్యకు 14% నిధులు కేటాయిస్తే తెలంగాణలో కేవలం 7% నిధులు మాత్రమే కేటాయిస్తున్నారు గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఒరేయ్ ముచ్చట్లు ఉంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించండి ప్రవేట్ యూనివర్సిటీ ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీల ను నిర్లక్ష్యం చేస్తూ ఇంతవరకు పాలకమండలి లేక మరియు బోధన బోధ నేతర పోస్టులు లేక పరిశోధనకు విద్యార్థులు పందుల గురవుతున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ లతో గారడి మాటలు చెప్పి రైతులను రుణమాఫీ పేరుమీద మోసం చేసింది కేవలం పక్క రాష్ట్రంలో ఎన్నికల ఉన్నాయని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు చనిపోతుంటే పట్టించుకోని కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతుంది ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు మరియు కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కేవలం ప్రవేటు మెడికల్ కళాశాల తొత్తుగా మారి వారి కనుసైగలలో పనిచేస్తున్న %ఎజ% గారు తెలంగాణ రాష్ట్రంలోని రెండో అతిపెద్ద యూనివర్సిటీ కాకతీయ విశ్వవిద్యాలయంలో భూముల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుమీద వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుంది వరంగల్ జిల్లాలో ప్రభుత్వ భూములు ఎన్నో ఉన్న కేవలం యూనివర్సిటీ భూమి మీదనే ఈ రాష్ట్ర ప్రభుత్వం కన్ను పడిందని ఏబీవీపీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను స్వాగతిస్తున్నాం కానీ ఇదే యూనివర్సిటీలో ఉండే మహిళ ఇంజనీరింగ్ కళాశాల లో సరైన వసతులు లేక ఉన్నాయి మరియు రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ రాక విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం పరిహారిస్తుంది పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ కళాశాలలో యాజమాన్యాలు విద్యార్థులను చల్లి ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోకుండా మొద్దు నిద్ర లో ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏపీ గద్ద దింపే వరకు నిద్రపోదని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్టల్స్ కన్వీనర్ వెలుతుల రాజకుమార్ గారు, వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరేపల్లి సుజిత్, మరియు జిల్లా కన్వీనర్ హరి చరణ్, శ్రీనివాస్, శివ, శ్రీశాంత్ , త్రినీష్ , రాజకుమార్, సిద్ధార్థ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు




# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు దుండిగల్ చౌరస్తాలో ఘన స్వాగతం

**పలు సమస్యలు, కార్యక్రమాలపై చర్చల నిమిత్తం నర్సాపూర్ మీదుగా వెళ్తున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం**

**కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు మెదక్ పర్యటనలో భాగంగా నర్సాపూర్ మీదుగా ప్రయాణిస్తున్న సందర్భంగా దుండిగల్ చౌరస్తాలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘన స్వాగతం పలికారు. మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఈ స్వాగత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మెదక్ నుండి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర్ చారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి. శ్యామ్ రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మంగమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, పి. మాధవరెడ్డి, శ్రీశైలం యాదవ్, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాళ్లబండ నరసింహ చారి, జి. మోహన్ రెడ్డి, మాలోత్ వెంకటేష్ నాయక్, నామాల శ్రీకాంత్, విజయ్ నాయక్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి తురాయి భానుగౌడ్, ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, నడికట్ల రోజా తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యదర్శిలు ఎస్. లత, తలారి రాజ్ కుమార్, యశ్వంత్ రెడ్డి, యువ మోర్చా నాయకులు ఆకుల విజయ్, ఎం. అతీష్ బాబు, ఆకుల యశ్వంత్ లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ నుండి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు కూడా హాజరయ్యారు. స్వాగత కార్యక్రమం అనంతరం రామచంద్ర రావు బీజేపీ కార్యకర్తలతో పలు అంశాలపై సమావేశమయ్యారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణలపై మార్గదర్శకాలు ఇచ్చారు.





# భైంసా పట్టణ కేంద్రంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాటే 56వ వర్ధంతి



**మీ వార్త ప్రతినిధి ,జులై 18**

ముధోల్ నియోజకవర్గం లోని భైంసా పట్టణ కేంద్రంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాటే స్టాచ్ వద్ద మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న మాజీ జడ్పీటీసీ క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలేరావు తానూర్ భీమ్ పవార్ కలసి అన్న భావు సాటే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాబోయే ఆగస్టు ఒకటో తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల జాతి కోసం పోరాడిన వ్యక్తి జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. వారితోపాటు గోడాపూర్ చంద్రభాన్ గణపతి, పూజారి లక్ష్మణ్ 108, మొగలి దత్తు , దుర్వత్ బాయి, గాడేకర్ రాజు భైంసా , వాగ్మరే బాలాజీ మౌల గైక్వాడ్ సాయినాథ్ ఝరి బి తది తరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబన్ని పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**మీ వార్త ప్రతినిధి ,జులై 18**

తానుర్ మండలంలోని బోల్స గ్రామానికి చెందిన తానూర్ మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ జెల్లెవార్ చంద్రకాంత్ యాదవ్ అమ్మ లక్ష్మీ ఇటీవలే అనారోగ్యనికి గురైన విషయం తెలుసుకున్న లిముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ వారి యోగక్షేమాలు తెలుసుకొని హైదరాబాద్ పట్టణంలోని యశోద ఆస్పత్రిలో పరామర్శించడం జరిగింది. అనంతరం బాసర మండల కేంద్రానికి చెందిన రాజు పట్వారీ అల్లుడు యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్న లికార్తీక్ రావ్ ను కలిసి పరామర్శించారు.

# ఉమ్రి కే గ్రామం లో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠే 56వ వర్ధంతి



**మీ వార్త ప్రతినిధి జూలై 18**

నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని ఓ గ్రామంలో ఉమ్రి కే గ్రామం లో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాటే గారి యొక్క 56వ వర్ధంతి సందర్భంగా అన్న భావు సాటే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . కమిటీ అధ్యక్షులు చిలింకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభి నూతి కోసం పోరాడిన వ్యక్తి కార్మికుల కోసం పాటుపడిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అది డాక్టర్ అన్న భావు సాటే అని కొనియాడారు. ఆగస్టు ఒకటో తేదీన అన్న భావు సాటే జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు చిలింకర్ లక్ష్మణ్,చిలింకర్ సాయి చిలింకర్ చంద్రకాంత్, చిలింకర్ శ్రావణ్ , ఉమ్రి కే గ్రామస్తులు యువకులు తది తరులు పాల్గొన్నారు



# నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు.

-మొదటిపేజీ తరువాయి

టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..? అమితాబ్ బచ్చన్ అయిపోతావా..? అని సీఎం రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి. నన్ను వేశ్యలాగా చూశారని, ఇంత నికృష్టపు ప్రభుత్వం ఎక్కడా లేదంటూ పోటీల్లో నుంచి మధ్యలో వెళ్లిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. కనీసం ఆ నేతలపై యాక్షన్ తీసుకున్నావా..? రాష్ట్ర పరువు అంతర్జాతీయంగా మంట గలిపినందుకు ఆడకూతుర్లకు క్షమాపణలు చెప్పావా..? నీదో ప్రభుత్వం.. నువ్వో ముఖ్యమంత్రివి. రోత మాటలు, నికృష్టపు డైలాగులతో వైఫల్యాలను దాచుకుంటున్నావ్ అని కేటీఆర్ మండిపడ్డారు. వెన్నుపోటు పోవడం అనేది రేవంత్ రెడ్డి కొత్తేం కాదు.. వెన్నతో పెట్టిన విద్య.. నమ్మి ఓటేసిన పాపానికి దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజల గొంతు కోసిన కసాయి రేవంత్ రెడ్డి. నాడు నోట్ల కట్టలతో అడ్డంగా దొరికిండు. ఈ రోజు ప్రజల నోట్లో మట్టి కొడుతుండు. త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో ఏర్పడ్డ ఈ తెలంగాణకు ఇలాంటి నికృష్టుడు మనకు సీఎంగా ఉండడం మనందరికీ అవమానం. కేసీఆర్ ప్రభుత్వంలో పదేండ్లు రైతు పొలంలో నీళ్లు ఉండాలి కానీ రైతు కళల్లో నీళ్లు ఉండకూదని నీళ్లు ఇచ్చాం. అనుక్షణం తపించి.. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారు. రైతుబంధు, రైతుబీమా పెట్టి తెలంగాణ రైతులను నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లిండు. దాని గురించి కూడా రేవంత్ చిల్లర మాటలు మాట్లాడిండు. బనకచర్ల విషయంలో అడ్డంగా దొరికిపోయిండు కాబట్టి.. కుర్తిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.



**నీ మనవడి మీద ఒట్టేసి చెప్పు.. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదా..? రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న**

తన సీఎం సీటుకు ఎసరు పెడుతారనే భయంతో ముగ్గురు మంత్రుల ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదాని నీ మనువడి మీద ఒట్టేసి చెప్పే ధైర్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దమ్ముంటే, మగాడివి అయితే చెప్పు. నీ సీటుకు ఎవడు ఎసరు పెడుతాడో అని చెప్పి ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అదే విధంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లు నువ్వు ట్యాప్ చేయడం లేదా..? బయటకొచ్చి నేను వీళ్ల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని నీ మనువడి మీద ఒట్టేసి చెప్తావా..? అని రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలో వేలాది మంది ఫోన్లు ట్యాప్ చేస్తున్న మాట వాస్తవం కాదా..? లై డిటెక్టర్ ముందు కూర్చుని చెప్తావా..? మగాడివి అయితే రా. దమ్ముంటే బయటకొచ్చి ఒట్టేసి చెప్పు. చేసేది గలీజ్ పనులు.. మీదికెళ్లి పెద్ద పెద్ద మాటలు. ఓ గల్లీ రౌడీలాగా ఢిల్లీకి పోయి సిల్లీ మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రికి ఒక్కటే చెప్తున్నా.. ఇప్పటికి 50 సార్లు ఢిల్లీకి పోయావు.. 50 పైసలు అయినా వచ్చాయా..? ఢిల్లీకి పోవడం చీకట్లో మోదీ, అమిత్ షా కాళు పట్టుకోవడం. రాహుల్ గాంధీ ఏమో నిన్ను దేకట్లేదు. అపాయింట్‌మెంట్ ఇస్తలేడు అని కేటీఆర్ పేర్కొన్నారు. నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు. మళ్లీ నన్ను అంటడు పారిపోయానని. కానీ పారిపోయి ఢిల్లీలో దాక్కున్నది నువ్వు. సొంత ఛాలెంజ్‌ను కూడా స్వీకరించలేదు నువ్వు. ఎప్పుడంటే ఎప్పుడు.. ఎక్కడంటే ఎక్కడ చర్చకు రెడీ. హామీలు అమలు చేయలేవు.. ఆ దమ్ము లేదు. పనికిమాలిన వితండవాదాన్ని ప్రజలు పట్టించుకోకండి. నికృష్ట రాజకీయాన్ని తప్పకుండా నిలదీయాలి. రానున్న రోజుల్లో గల్లా పట్టి అడగాలి అని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి.

**2034 వరకు పాలమూరు బిడ్డే సీఎం**

భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు. 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతా. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



**మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు.. చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి**

తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. "చంద్రబాబూ.. మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం?చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా. పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ.. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా" అని సీఎం అన్నారు.

# ప్రైవేటు హాస్టల్స్ పై ఫోకస్.. ప్రభుత్వం హాస్టల్స్ సంగతేంటీ

**హైదరాబాద్ :** ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి, వాటిలో విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. అయితే కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులు అత్యంత దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ప్రత్యక్షంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వుమన్ అండ్ చైల్డ్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద తనిఖీలు చేయడం వల్ల బట్టబయలయ్యాయి.తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో లక్షల రుపాయాలు వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు చెందిన వారు సైతం కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పిస్తున్నారు. కాని అందుకు తగిన విధంగా విద్యార్థులకు వసతులు కల్పించే విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు కల్లారా చూస్తే తప్ప తెలియదు. ప్రధానంగా ఈ విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడరు. లోపల ఏం జరుగుతుందో బయటికి తెలియకుండా జాగ్రత్త పడతారు. అవసరమైతే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడరనే విమర్శలున్నాయి. కనీసం తల్లిదండ్రులను కూడా లోపలికి అనుమతించకపోవడం. వారు ఏ పరిస్థితులో హాస్టళ్లో ఉంటున్నారు. ఎలా, ఏం తింటున్నారు.. అనే విషయాలపై బయటికి ఎవరు చెప్పినా, వారిని మానసిక వేధించడం, పనిష్మెంట్ కింద సస్పెండ్ చేయడం లాంటి దుర్మార్గపు పోకడలను అనుసరిసరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ పరిశీలనలో బయటపడ్డాయి. కాని వారిపై చర్యలు తీసుకునే ధైర్యం గత ప్రభుత్వాలు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా ఆ దిశలో అడుగులు వేయాలని కోరుకుంటున్నారు.అయితే ప్రైవేట్ హాస్టళ్లలో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేయడం లేదని, అక్కడి పరిస్థితి, అక్కడ ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే ప్రశ్న ఉదయించడం సర్వసాధారణమే. కాని అందుకు ఆమె ధీటైన సమాధానం చెప్పారు. కేవలం ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు విజిట్ చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. అయితే వాటి పరిస్థితి లక్షలు పెట్టి చదివిస్తున్న హాస్టళ్లతో పోల్చడం సమంజసం కాదు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అనుకున్న స్థాయిలో మెరుగ్గా లేకపోయినా, ప్రైవేట్ హాస్టళ్లలలో పరిస్థితి మరీ దయనీయంగా కనిపిస్తోంది.కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విషయానికి వస్తే, ఒక ఉన్నతాశయంతో జెడ్పీటీసీగా ఎన్నికై రాజకీయాల్లోకి వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా సేవలందిస్తు వస్తున్నారు. రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యురాలిగా, దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మాట తప్పని, మడమ తిప్పని సిద్దాంతాన్ని పునికిపుచ్చుకున్ననేరెళ్ల శారద వేసే ప్రతి అడుగుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు బలమైన ప్రోత్సా హాన్ని అందిస్తున్నట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు సమస్యలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళ్లేందుకు వెనుకాడని మనస్తత్వం వుమన్ కమిషన్ చైర్ పర్సన్ పదవిలో రాణించేందుకు దోహదపడింది.ఏ సమస్యనైనా చెప్పుకోలేక, లోలోపల కుమిలిపోతూ బాధ అనుభవిస్తున్న విద్యార్థినుల సమస్యలను పట్టించుకోవడం, తామున్నామన్న భరోసా కల్పించే విషయంలో ఒక బలమైన అడుగు పడిందని భావించవచ్చు. అయితే ఒకేసారి పూర్తిగా ప్రక్షాళన సాధ్యం కాకున్నా, అంచెలంచెలుగా మార్పుకు ఈ అడుగు శ్రీకారం కావాలని, ఇలాంటి ప్రయత్నానికి అందరి మద్దతు ఉంటేనే పరిస్థితులు మారుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.




## యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ



**హైదరాబాద్:** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్ని సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నాం. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయి" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగింది" అని భట్టి విక్రమార్క అన్నారు.

## క్రెడిట్ వార్ షురూ

-మొదటిపేజీ తరువాయి

మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన చీలో పోస్ట్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీష్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

## కిరిటీ డ్యాన్స్‌కు మంచి మార్కులు

**హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కథానాయకుడిగా పరిచయమైన సినిమా 'జూనియర్'. శ్రీ లీల హీరోయిన్. జెనీలియా కీలక పాత్ర చేశారు. కన్నడ స్టార్ రవిచంద్రన్, రావు రమేష్ తదితరులు నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అయింది'జూనియర్' ప్రీమియర్ షోస్ చూసిన జనాలు అందరూ చెప్పే మాటలో కామన్ పాయింట్ ఒక్కటే... కిరీటి డ్యాన్సులు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే తనకు ఇష్టమని సినిమా విడుదలకు ముందు కిరీటి చెప్పారు. డ్యాన్సుల్లో తన ఫేవరెట్ హీరో స్టైల్ ఫాలో అయ్యారు కిరీటి. యాక్షన్ సీక్వెన్సులు కూడా బాగా చేశారని పేరు వచ్చింది. నటుడిగా, హీరోగా ఆయనకు మంచి డెబ్యూ అని టాక్ వచ్చిందికిరీటి రెడ్డి డ్యాన్సులకు మంచి మార్కులు పడ్డాయి కానీ సినిమాకు మాత్రం సూపర్ హిట్, యునానిమస్ పాజిటివ్ టాక్ రాలేదు. కమర్షియల్ టెంప్లేట్, రొటీన్ ఫార్ములా కథతో సాగే సినిమా అని ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ చెబుతున్నారు. 'జూనియర్' ఫస్టాఫ్ కమర్షియల్ అయితే సెకండాఫ్ అంతా ఎమోషనల్‌గా సాగిందట. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలు మళ్ళీ మళ్ళీ తెరపై వచ్చినట్టు ఉన్నాయని కొందరు విమర్శలు చేస్తున్నారు. విలన్ క్యారెక్టర్ వీక్ అని కూడా టాక్ వచ్చింది.రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పాటల్లో 'వైరల్ వయ్యారి' కొన్నాళ్లు వినిపించడం గ్యారెంటీ. ఆల్రెడీ విడుదలైన లిరికల్ వీడియోలో స్టెప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కిరీటి, శ్రీ లీల పెయిర్ డ్యాన్స్ బాగా చేయడం కూడా కలిసి వచ్చింది. సినిమా చూసిన జనాలు కిరీటి గురించి మాట్లాడుతున్నారు తప్ప హిట్ అని మాత్రం అనడం లేదు. సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉంది? ట్విట్టర్‌లో ఎవరెవరు ఎలా వేశారు? అనేది ఒక్కసారి చూడండి.

## వెలవెలబోతున్న సోషల్ మీడియా

## పాపం...రేవంత్

**హైదరాబాద్ :** మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు. సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు.ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాల్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు.ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.

# మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు

- వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులు అవుదాం
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ





**మీ వార్తా న్యూస్ జులై 18,వరంగల్:**

మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో ..గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శు భం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ..మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు.గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాలికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా తరఫున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం కేటాయించండి.

జాతీయ రహదారుల సంస్థ ఆర్.ఓ. కృష్ణ ప్రసాద్ ను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్..



**పటన్ చెరు మీ వార్త ప్రతినిది**

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్ల స్టాండ్ లేకపోవడంతో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద సరిపడా స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో కృష్ణ ప్రసాద్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి నుండి ఇస్నాపూర్ వరకు ఆటోలు నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్న వేలాది మంది డ్రైవర్లకు లింగంపల్లి చౌరస్తాలో ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా గిరాకీలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మూలంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ఇటీవల ఆటో డ్రైవర్ల జేఏసీ సైతం తమకు విన్నవించిందని తెలిపారు. నూతనంగా నిర్మించిన లింగంపల్లి ఫ్లైఓవర్ కింద ఆటో డ్రైవర్లకు అనుగుణంగా పార్కింగ్ స్థలం కేటాయిస్తే వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపవచ్చని కోరారు. ఇందుకు స్థానుకూలంగా స్పందించిన ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్.. త్వరలోనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

- రేగొండ శ్రేష్ఠ బెంగుళూరు బేకరి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్..



**మీ వార్త పరకాల ప్రతినిధి, రేగొండ :**

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని ఆర్థికంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన ముదురుకోళ్ల సన్నీ కి చెందిన నూతన బేకరి శ్రేష్ఠ బెంగుళూరు బేకరి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే గ్రూపు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.



**పటన్ చెరు జూలై 18 మీ వార్త ప్రతినిది:**

శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరువు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. గురు పూర్ణిమ ముగింపు ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 3 వేల మంది భక్తులను పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశ్రమానికి తీసుకెళ్లేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రామి రెడ్డి, గిరి, భక్తులు పాల్గొన్నారు.

## మీలా వంశి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి :**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు 33 వ వార్డు ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు శ్రీరామ్ నగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ లోని శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ వన్ నుంచి రోడ్ నెంబర్ 6 వరకు రోడ్డు మార్గాలను తెలియజేసే పేర్లతో ఇనుప స్తంబాలని నిర్మాణం చేసి ఆయా రోడ్ల వద్ద ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మీలా వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి తెలంగాణ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తాము శ్రీరామ్ నగర్ లో రోడ్ల నిర్మాణం కోరినప్పుడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు చేయించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. తన సొంత ఖర్చులు 20000 ఖర్చుపెట్టి శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 1 నుంచి రోడ్ నెంబర్ 6 వరకు ఐరన్ రాడ్లతోని నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నేమ్ బోర్డుల ద్వారా ప్రజలకు చిరునామా తెలియడం సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. మాజి మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో తాను వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు తన వంతు సేవ చేస్తున్నాని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాద్, మంచాల శ్రీనివాస్ గుప్తా, శ్రీరంగం రాము, యామ సంతోష్,, ఇంకా వార్డుకు చెందిన నాయకులు మహంకాళి శివ,, వెంపటి శ్రీను, రాజేష్,, గూడూరు రవి,, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## కైసర్ నగర్ అభివృద్ధికి కూన శ్రీశైలం గౌడ్ సంకల్పం

- 54 లక్షలతో సిసి రోడ్డులకు మంజూరు, కాలనీవాసులతో పర్యటన





**కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. స్థానిక ప్రజల విన్నపం మేరకు సంబంధిత అధికారులతో చర్చించి మజీద్-ఇ-రెహ్మానియా నుంచి గణేష్ కట్ట రోడ్డుకు చివరి వరకు రూ.54 లక్షల వ్యయంతో సిసి రోడ్డుల నిర్మాణానికి మంజూరు కల్పించారు. సిసి రోడ్ల మంజూరైన కాలనీలో స్వయంగా కాలినడకన పర్యటించిన శ్రీశైలం గౌడ్, కాలనీవాసులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాం. కైసర్ నగర్ అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి సహకరించారు. ఆయనకు కుత్బుల్లాపూర్ ప్రజల తరుపున కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.ప్రాంత అభివృద్ధిలో మరింత శ్రద్ధ చూపి, అవసరమైన వనరులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ తౌసిఫ్ అహ్మద్, మహమ్మద్ దావూద్, అబ్దుల్ జమీల్, మహమ్మద్ జబ్బార్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖుద్దుస్, రాములు, నర్సాగౌడ్, భవాని అక్క, మహమ్మద్ అలీమ్, మహబూబ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత కాంగ్రెస్ తోనే సాధ్యం





- మహిళల ప్రగతి ప్రజా ప్రభుత్వం లోనే పురోగతి
- వడ్డీ లేని రుణాలతో మహిళను మహారాణులు చేయడమే లక్ష్యం.
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి తరలిన టేకుమట్ల మహిళలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులని చేసే దిశగా వడివడిగా పడుతున్న అడుగులు..
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల జులై 18 మీ వార్త:**

మహిళల ప్రగతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పురోగతి చెందుతుందని,మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు వడ్డీ రుణాలను ఇచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.నూతన రేషన్ కార్డు,ఇందిరా మహిళా శక్తి చిట్యాల మండల కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండలం నుంచి 2500 సంఖ్యలో మహిళలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయి మహిళలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సుమారు 20వేల మంది మహిళలు ఒక్క దగ్గర చేర్చి ఈ సభను ఇంత విజయవంతం చేయడానికి సహకరించిన ఉద్యోగస్తులకు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,ఆయా గ్రామా శాఖ అధ్యక్షులకు కమిటీలకు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## భారతీయ జనతా పార్టీ
## మెదక్ జిల్లా కార్యకర్తల సమ్మేళనం.




**పటన్ చెరు జులై 18 మీ వార్త ప్రతినిది:**

రామచంద్ర రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తరువాత మొదటిసారి మెదక్ జిల్లా పర్యటనకు వెళ్తున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారికి ఘనస్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్.

## ఇందిరా మహిళా శక్తి ద్వారా
## మైనారిటీ మహిళలకు కుట్టుమిషిన్ల పంపిణీ

**- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 200 మంది లబ్దిదారులకు మద్దతుగా కార్యక్రమం - కొలన్ హన్మంత్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):**

నిజాంపేట్ హైదర్‌నగర్ పరిధిలోని టి.ఎం.ఆర్.ఐ.ఈ.ఎస్ జూనియర్ బాయ్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టుమిషిన్లు అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అర్హత కలిగిన లబ్దిదారులకు ఆర్థికంగా బలాన్ని అందించేందుకు ప్రభుత్వం ఈ మిషిన్లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వావలంబిగా మారేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి ఇది చక్కటి అవకాశమని వారు అభిప్రాయపడ్డారు.

## సరైన పత్రాలు లేని వాహనాలను జప్తు చేస్తాం

**- జవహర్ నగర్ ఎస్ హెచ్ వో సైదయ్య**



యాప్రాల్ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**జవహర్ నగర్,మీ వార్త జులై 18:**

సరైన పత్రాలు లేకుండా వాహనాలు రోడ్లపై తిరిగితే జప్తు చేస్తామని వాహనదారులను జవహర్ నగర్ ఎస్ హెచ్ వో సైదయ్య హెచ్చరించారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ ప్రాంతంలో ఎస్ హెచో వో సైదయ్య ఆధ్వర్యంలో.. శుక్రవారం సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్లను .. తొలగించి మాదకద్రవ్యాలను సరఫరాల చేస్తున్న వారిపై ప్రత్యేక.. దృష్టి సారించామని అన్నారు. ప్రతి వాహనాన్ని సిబ్బంది క్షుణ్ణంగా... పరిశీలించి, 6వాహనాలకు సీజే చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వేణుమాధవ్. నర్సిరెడ్డి, మమత, పోలీసులు.. పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజె హెచ్ 143 ప్రింట్
## మీడియా జిల్లా ఉపాధ్యక్షులుగా కాటం నాగరాజ్

**మెట్ పల్లి జులై 18 మీ వార్త ప్రతినిధి**





టీయూడబ్ల్యూజె హెచ్ 143 ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా మెట్ పల్లి సాక్షి విలేఖరి కాటం నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా వార్త మెట్ పల్లి ఆర్సీ ఇంచార్జి బెజ్జారపు నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ లు శుక్రవారం తెలిపారు. వీరి నియామకానికి సహకరించిన జిల్లా బాధ్యులు, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు (హెచ్ 143)లక్కం మల్లేష్, సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## రాజకీయంగా ఎవరిని ఎవరు ఎదుర్కోవాలో
# స్థానిక సంస్థల ఎన్నికల్లో తేల్చుకుందాం...

**- వ్యక్తి గత విమర్శలు విమర్శలు చేసి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా...**

**- బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఎండి అక్రమ్**



**టేకుమట్ల జూలై 18 మీ వార్త**

రాజకీయంగా ఎవరిని ఎవరు ఎదురుకోవాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తేల్చుకుందాం అని టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండి అక్రమ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో అక్రమ్ మాట్లాడుతూ...మా నాయకుని గురించి మీ స్థాయి కి మించి మాట్లాడడం మీ అవివేకానికి నిదర్శనం.ప్రజల సమస్యలతో బ్లాక్ మెయిల్ చేస్తూ బలే వ్యాపారం చేస్తాడు మీ సత్తన్న, ఏ పని లేని మీ సత్తన్న కు మూడు సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో మీరే చెప్పండి అన్నారు.
నీతిగా నిజాయితీ గా చట్ట బద్దంగా మొదటి నుండి వ్యాపారాలు చేస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న మా నాయకుని గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా.మా గండ్ర వెంకటరమణారెడ్డి ఎంతో కష్టపడి నియోజక వర్గ ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులనగా భావించి సొంత డబ్బులు కూడా నియోజకవర్గ ప్రజల కోసం ఖర్చు పెట్టె మంచి మనసున్న నాయకుడు, తనకోసం తన కుటుంబం కోసం నియోజక వర్గంలో ఉన్న బడా బాబులను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ పబ్బం గడుపుతున్నది మీ నాయకుడు ఇంకోసారి మా నాయకుల గురించి మాట్లాడాలంటే ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. మేము మీ నాయకుల ఒక్కొక్కరి చరిత్ర లు బయట పెడితే మండల కేంద్రంలో మొహం ఎత్తుకుని కూడా తిరుగలేరు. కావాలని మమ్మల్ని రెచ్చగొడితే మీ అవినీతి నాయకుల భరతం పడతాం ఖబార్ధార్.భూపాల పల్లి నియోజక వర్గంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది, గండ్ర వెంకట రమణా రెడ్డి , మరియు బీఆర్ఎస్ ప్రభుత్వం.

**భూపాలపల్లి కి మీ నాయకుడు ఏం చేశాడని ఎగిరెగిరి పడుతున్నారు.**

బిఆర్ఎస్ పార్టీ లో మండల పార్టీ అధ్యక్ష పదవి కి ఎన్నికలు ఉండవు. అధ్యక్షులు గా ఎన్నిక ఏకగ్రీవం అయినా లేక అధిష్టానం నిర్ణయం ఫైనల్ గా ఉంటుంది. అది కూడా తెలియకుండా మీ నాయకుడు పార్టీ లో ఎలా ఉన్నడో తనకే తెలియాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మన మండలంలో ఐదు గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు అయితే అన్ని గ్రామాల్లో పూర్తి అయి నాయి. ఒక్క మీ నాయకుని గ్రామంలోనే ఎందుకు పూర్తి కాలేదో, మీ నాయకుని సత్తా ఏమిటో కూడా అర్థంఔతుంది.
నాయకుని సత్తా అనేది ప్రజలకు సేవ చేయడం లోనే ఉంటుంది. రోడ్ల పై చేసే రౌడీజం లో సత్తా ఉండదు. ఇసుక మాఫియా లో పుష్ప 3 గా పేపర్ లో వచ్చింది, మీ కాంగ్రెస్ పార్టీ నాయకునికా, లేక మా పార్టీ నాయకునికా మీకే అర్థం కావాలి. ఒక స్పష్టత కలిగిన హుందా గా ఉండే రాజకీయాలు చేయాలని హితవు పలుకుతున్నాం, మీ పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.
ఈ కార్యక్రమం లో వారితో పాటు యూత్ నాయకులు నానావేని కుమార్, బోండ్ల ప్రభాకర్, చేలకని రాకేష్ గొల్లపల్లి జగదీష్, ఇచ్చంతుల రాజకుమార్, బందెల శ్రావణ్, మచ్చ శ్రీకాంత్, జెట్టి రఘు, దాసరి నాగరాజ్, సొల్లెట్ నరేష్, యాల్లా శివ, యాల్లా కార్తీక్ రెడ్డి తదితరులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను
# కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**








**టేకుమట్ల చిట్యాల, జులై 18(మీ వార్త) :**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ సెర్ప్ అధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్దికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.
మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని
ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని సృష్టి లేదని ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ
మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు.
రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లతో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు
ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళ మరణిస్తే ఆమె బ్యాంకు రుణం మాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా సంఘంలో సభ్యులుగా చేర్పిస్తున్నామని అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.
గోదాంలు మిల్లులు పెట్రోల్ బంకులు కోళ్ల ఫామ్ లు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సోలార్ విద్యుత్తు ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాల కు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని మహిళలు సంతోషంగా ఉండాలని మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని పిల్లలను బాగా చదిస్తారని వివరించారు. నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంఘంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ మహిళా సంఘలాలలో సభ్యులుగా చేరాలని సూచించారు.
శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.
మండలానికి ఒకటి చొప్పున బస్సు ఇస్తున్నామని అన్నారు. నైన్ పాక లో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్తు ప్రభుత్వమే కొనుగోలు చేసి సంఘాలను నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు రాజీవ్ ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 6700 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లించామని అలాగే నిమ్స్ లో అంచనాలు వేయించి ఆరోగ్య శ్రీ కవరు కానీ 1100 మందికి ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు. చదువుకున్న విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ధనవంతులు తినే బియ్యమే పేదలు తినాలన్న సంకల్పంతో సంవత్సరానికి 4 వేల కోట్ల రూపాయలు భారం పడుతున్నా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సన్న దాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. ఆనాడు వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తునిచ్చారని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇప్పటి వరకు గృహజ్యోతి ఉచిత విద్యుత్తుకు 280 కోట్లు చెల్లించామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో గాంధీనగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణము చేపట్టనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు సందర్భంగా 6 గురు వ్యక్తులు 1190 జీవాలు మరణించాయని 124 చెరువులు తెగిపోయాయని ఆనాడు ముఖ్యమంత్రి పరామర్శించలేదని తమ ప్రభుత్వం ఏర్పాటు తదుపరి మరణించిన వ్యక్తులకు జీవాలకు పరిహారం అలాగే తెగిన చెరువులకు 30.70 కోట్లతో మరమ్మతులు చేసి పంట పొలాలకు సాగు నీరు అందించామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని ప్రజలకు సులభంగా ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.
6.60 కోట్లతో గోరి కొత్తపల్లి గణపురం మండలాల్లో ఎంపిడిఓ కార్యాలయాలు నిర్మాణము చేసినట్లు తెలిపారు. 100 కోట్లతో దెబ్బ తిన్న రహదారులు మరమ్మతులు చేశామని
5.50 కోట్లతో జిల్లాసమాఖ్య భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పనులు విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టు పనులు
6 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు మొబైల్ చేపల విక్రయ వాహనం చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింపచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ రజని అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి డిఆర్డీఓ బాలకృష్ణ మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్ ఆర్డిఓ రవి మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి కళ్యాణి గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ సింగిలో విండో చైర్మన్లు ఎంపిడిఓ జయశ్రీ తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మూకిరాల మధువంశీకృష్ణ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో అక్రమ సెల్లార్ వరద నీటిలో మునక



గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో రాంకీ ఎదురుగా వరద నీటిలో అక్రమ సెల్లార్ తో 3 అంతస్తులు ,కమర్షియల్ భవనం నిర్మాణం.



వార్త

తిసుకుంటున్నారని అన్నారు. వారం రొజులపాటు

## అక్రమ సెల్లార్ నిర్మాణాలకు అధికారులు కళ్లెం వేయరా?

- గాజులరామారంలో అక్రమ జి౦3 కమర్షియల్ భవనం నిర్మాణం - అధికారుల చర్యలేమి!
- రాంకీ అపార్ట్మెంట్స్ వద్ద ప్లాట్ నెం.128లో అక్రమ సెల్లార్ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం - స్థానికులు ఆగ్రహం వ్యక్తం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి , నామ మోహన్, జూన్ 26: (మీ వార్త ):

సర్కిల్ 26 పరిధిలోని గాజులరామారం ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. రాంకీ అపార్ట్మెంట్స్ సమీపంలో ప్లాట్ నెంబర్ 128లో సెల్లార్తో పాటు జి౦3 అంతస్తుల వాణిజ్య భవనం అక్రమంగా నిర్మించబడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. నియమాలను తుంగలో తొక్కుతూ కమర్షియల్ భవనాన్ని నిర్మిస్తుండగా, పక్కనే ఉన్న నివాసితులు ఈ నిర్మాణం వల్ల ఎదురయ్యే భద్రతా సమస్యలను ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా అవగాహన లేకపోయినట్లే అధికారుల తీరుతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "సెల్లార్ స్థలం పార్కింగ్ కోసం ఉండాల్సింది, కానీ ఇది పూర్తి వాణిజ్య వాడకానికి మార్చేశారు. ఇకపై ఇలా వదిలిపెట్టి ఇంకెన్ని భవనాలు అక్రమంగా ఎదుగుతాయో!" అంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక, వర్ష కాలంలో ఈ సెల్లార్లోకి నీరు చేరే ప్రమాదం ఉంది. ఇది భవన నిర్మాణానికి, పక్కనున్న ప్రాంతాలకు ప్రమాదం కలిగించే అవకాశముంది.

అక్రమ సెల్లార్ లో చేరుతున్న వరద నీరు

**- అక్రమ భవనాలపై ఉక్కుపాదం మోపాల్సిన జి.హెచ్.ఎమ్.సి , టౌన్ ప్లానింగ్ శాఖలు ఎప్పుడు మేల్కొంటాయో?**

ప్రజా డిమాండ్లు, హక్కులు గాలికొదిలేసే విధంగా అధికారుల వైఖరి కొనసాగితే, స్థానిక ప్రజలు ఉద్యమ బాట పట్టే అవకాశముందని విశ్లేషకులు అంటున్నారు. ఇకనైనా ప్లాన్ మంజూరు లేని ఈ నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై

ప్లాట్ నెంబర్ 128లో సెల్లార్తో పాటు జి౦3 అంతస్తుల వాణిజ్య అక్రమ భవనం

అసలైన కార్యాచరణ ఎప్పుడు మొదలవుతుందన్నది ఆసక్తికర ప్రశ్నగా మారింది.

epaper.mvartanews.com
27 Jun 2025 - Page 6

ఈ అక్రమ సెల్లార్ భవనం పై ( మీ వార్త) దినపత్రికలో జూన్ 26 న వచ్చిన వార్త కథనం

- చిన్నపాటి వర్షానికే వరద నీటిలో మునిగిన అక్రమ సెల్లార్ భవనం
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది ?
- ఇకనైనా ఈ అక్రమ సెల్లార్ భవనంపై తక్షణ చర్యలు తీసుకోవాలి : స్థానికులు

కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి రాంకీ ఎదురుగా ఉన్న అక్రమ సెల్లార్ భవనం పూర్తిగా నీటమునిగింది. ఈ భవనం చిన్నపాటి వర్షానికే వరద నీటిలో మునిగిపోతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని పట్టించుకోని పట్టణ ప్రణాళిక అధికారులు, సంబంధిత శాఖలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అప్రమత్తమై ఈ అక్రమ సెల్లార్ భవనంపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి వర్షంలోనూ నివాసితులు, ప్రజలు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి తలెత్తకుండా అధికారులు చొరవ చూపాలని, అక్రమ నిర్మాణాలకు సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణ ప్రణాళిక, జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని వారు మండిపడుతున్నారు.

# ఈ నెల23 న విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి.

## వామపక్ష విద్యార్థి సంఘాలు పి డి ఎస్ యు -ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్బి ఏఐపీఎస్యు డిమాండ్

నిర్మల్ జిల్లా జూలై 18 మీ వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఐబీలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పిడిఎస్ యుజిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్, ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షులు వ్యవహార రాహుల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సిహెచ్ దిగంబర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కైలాస్ ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి పరమేశ్వర్, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 23న నిర్మల్ జిల్లాలోఉన్న ప్రభుత్వ,కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు నాయకులు భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నవీన్ రాజ్ రత్నం తదితరులు పాల్గొన్నారు.




# వశిష్ట హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ







నిర్మల్ జూలై 18 మీ వార్త ప్రతినిధి

నిర్మల్ ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక వశిష్ట హై స్కూల్ ఆదర్శ్ నగర్ యందు బోనాల పండుగ ఉత్సవాలను నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో ,విద్యార్థులు పోతురాజు విన్యాసాలు చేపట్టి ఆకట్టుకున్నారు . తెలంగాణ సాంప్రదాయంలో విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బోనాల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించుతు, ఈ యేడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ మరియు ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# ఉషోదయ కాలనీలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా పోటరాజుల నృత్యాలతో సందడి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని ఉషోదయ కాలనీలో బోనాల పండుగ వేడుకలు శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. టీపీసీసీ మాజీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా నిర్వహించిన పోతరాజుల నృత్యాలు ఆహుతులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ప్రస్తుత కాలంలో సంప్రదాయ పండుగలను ఈ తరహాలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని శ్రీశైలం గౌడ్ వ్యాఖ్యానించారు. ప్రజల భద్రత, శాంతి కాపాడాలని అమ్మవారిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సంబరాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, నైవేద్యాలు సమర్పించడంతో పాటు స్థానిక యువత పోతరాజుల నృత్యాలతో హరివిల్లు రేపారు.

# బైక్, కారు ఢీకొన్న ఘటనలో మహిళ దుర్మరణం

బాచుపల్లి విఎన్ఆర్ కాలేజ్ వద్ద రోడ్డు దాటుతుండగా ప్రమాదం - రేణుక అనే మహిళ అక్కడికక్కడే మృతి

కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):



వేగంగా వచ్చిన బైక్, కారు ఒకదాని తరువాత ఒకటి ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాచుపల్లి పోలీస్, స్థానికుల వివరాల ప్రకారం మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన రేణుక (43) బోనాల పండుగ సందర్భంగా తన కుమార్తె ఇంటికి బాచుపల్లికి వచ్చింది. ఈ క్రమంలో బాచుపల్లి విఎన్ఆర్ కాలేజ్ ఎదుట రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని బైక్ వేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టింది. ఆ వెంటనే వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు కూడా రేణుకను ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఘటన జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రస్తుతం బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనాలను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. మహిళ మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

# 5 వ సారి పాల సెంటర్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బొడిగె రఘుకు బిఆర్ఎస్ పార్టీ తరుపున ఘన సన్మానం



జూలై:18:( మీ వార్తా:తుంగతుర్తి)

:యాదాద్రి భువనగిరి జిల్లా: అడ్డగూడూర్ మండల పరిధిలోని లోని డి రేపాక గ్రామ పంచాయతీ మదర్ డెయిరీ పాల సోసైటి చైర్మన్ గా 5 వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయిన బొడిగే రఘు ఎన్నికనులి అడ్డగూడూర్ మండల పార్టీ తరుపున బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ లులి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, సింగిల్ విండో డైరెక్టర్ ఎల్లాంల వీరస్వామి,బిఆర్ఎస్ పట్టణ శాఖ ప్రధానకార్యదర్శి గజ్జెల్లి రవి,బిఆర్ఎస్ మండల నాయకులు పోలేపాక అబ్బులు,చిప్పలపల్లి నరేందర్ ,సూరారం రాజు,గూడెపు పరమేష్,పనుమటి సతీష్,కూతాటి గణేష్,బండారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం నూతన చైర్మన్ రఘు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు సోసైటి సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# బోనాల పండుగకు ముస్తాబవుతున్న షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం

## ఆలయ పరిసరాలను శుభ్రపరచిన పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ
## ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహణ







కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):

ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం అంగరంగ వైభవంగా ముస్తాబవుతోంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయించి, చెత్తాచెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. తమ కృషికి గుర్తింపుగా కృష్ణ గౌడ్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేసి అభినందించారు. ఆలయాన్ని తీరొక్క రంగులతో పూలమాలలతో అలంకరించడంతో పాటు విద్యుత్ దీపాలతో ప్రత్యేక శోభను అందిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులను కల్పిస్తూ, అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవాని గురుస్వామి, బి. భద్రయ్య, బి. విజయ్, మల్లేష్, పోతారాజు సన్నీ, సందీప్, ఐ డాల్స్ డెకరేషన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించనున్న బోనాల ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి

- మంగళ వాయిద్యాలతో అమ్మవారికి పట్టువస్త్రాలను
- సమర్పిస్తున్న జువ్వాడి నర్సింగ్ రావు
- భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న జువ్వాడి





**మెట్ పల్లి జులై 18 మీ వార్త ప్రతినిధి**

మెట్ పల్లి పట్టణంలో ప్రముఖ దేవాలయమైన శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో బాగుండాలని పాడిపంటలు మంచిగా పండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు, తెలంగాణ ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం మండల అధ్యక్షుడు తిప్పి రెడ్డి అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరు మహేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్, కొమ్ముల సంతోష్ రెడ్డి,నాయిని సురేష్, నునుగొండ నరేష్, భూరం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి..

**మీ వార్త పరకాల ప్రతినిధి**

భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం లోని జుబ్లీనగర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కొంపెల్లి నర్సయ్య తండ్రి ఇటీవలకాలంలో చనిపోగా కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఎడునూతుల నిశీదర్ రెడ్డి వారి వెంట బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి తుర్పాటి మల్లేష్ , మండల కోశాధికారి పింగిలి రవీందర్ రెడ్డి గ్రామ బూత్ నాయకులు మాడిషెట్టి. రాజు, ఆరుట్ల సత్తయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మి దేవి కి మొక్కులు చెల్లింపు

**మెట్ పల్లి జూలై 18 మీ వార్త ప్రతినిధి**



మెట్ పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డప్పు చప్పుల్లతో బోనం సమర్పించి నైవేద్యాలు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు .ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సంఘం తరపున అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంగు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఓల్లాడపు లింబాద్రి, ఏశమేని గణేష్, బోడ్ల రాజేందర్,పుప్పాల ఆత్మారం, బోడ్ల రాహుల్,జెట్టి రూపేష్, బొడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించిన బంగారు దీపక్



**మేడిపల్లి జులై 18 మీ వార్త ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డిని అంబేద్కర్ సంఘం నాయకులు బంగారు దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు . వీరితో పాటు మేడిపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ధూళిపాల శంకర్ అంతడుపుల విజయ్ కుమార్ కొమిరెడ్డి తిరుపతి రెడ్డి కాటిపల్లి మల్లారెడ్డి దాసరి సునీల్ చిట్యాల రాజేందర్ నరేందర్ తదితరులున్నారు

# అందమైన చేతిరాత విద్యార్థుల విజయానికి పునాది

## హెచ్ఎం సుభాష్ చంద్రబోస్ రెడ్డి





**జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ ఆధ్వర్యంలో ఉచిత ల్యూసిడా చేతిరాత శిక్షణా శిబిరం ముగింపు**

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ**

**కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):**

విద్యార్థుల్లో అందమైన చేతిరాత అభివృద్ధి చేస్తే వారు పరీక్షల్లో అధిక మార్కులు సాధించడమే కాకుండా, ఆత్మవిశ్వాసం పెరిగి క్రమశిక్షణ అలవడుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. గత రెండు వారాలుగా జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ల్యూసిడా చేతిరాత శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. శిబిర ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ హెచ్ఎం మాట్లాడారు. విద్యార్థులు శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను క్రమశిక్షణతో ప్రాక్టీస్ చేస్తే రాబోయే పరీక్షల్లో పాఠశాల పేరు గౌరవంగా నిలబెట్టగలరని అన్నారు. ఈ సందర్భంగా అకాడెమీ డైరెక్టర్ వంపు మల్లయ్యను పాఠశాల తరపున శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. హ్యాండ్ రైటింగ్ శిక్షకుడు మల్లయ్య మాట్లాడుతూ చేతిరాత అభ్యాసం సరళమైన ప్రక్రియే అయినా దాన్ని ఇష్టపడి క్రమపద్ధతిగా అలవర్చుకుంటే విద్యార్థుల రచనా నైపుణ్యం మెరుగుపడి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిక్షనరీలు, జామెట్రీ బాక్సులు, స్కెచ్ పెన్ లు బహుమతులుగా అందజేశారు. కె.వైష్ణవి, జి.హారిక, ఎన్.శృతి లు ప్రథమ బహుమతులు, అంజు, ఆశ, కాజల్, సౌమ్య శ్రావణి ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. తృతీయ బహుమతులను పలు విద్యార్థులు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధూ, నరేందర్ రెడ్డి, త్రివేణి, సునంద, శ్రీదేవి, మధులత లతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో**

**మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఎమ్మెల్సీ రాజు భేటీ - సమస్యల పరిష్కారానికి హామీ**







**కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):**

నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లోని తన కార్యాలయంలో ఇటీవల కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజు వారికి సానుకూలంగా స్పందించారు. ప్రజల అభ్యున్నతే తన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి నిఖార్సైన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులతో సమన్వయం ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. అదే కార్యక్రమంలో పలు ప్రాంతాల్లో నిర్వహించబోయే బోనాల ఉత్సవాలకు రావాల్సిందిగా పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ రాజును ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను అందజేశారు.




ఈ సమావేశంలో పలువురు కాలనీల ప్రతినిధులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పడం కాంగ్రెస్ నాయకులకు సిగ్గుచేటు: బీఆర్ఎస్

**అభివృద్ధి పనులను తమకే కేటాయించిన నిధులుగా చిత్రీకరించడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమే: మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ విమర్శ**

**కుత్బుల్లాపూర్ ,జులై 18: ( మీ వార్త ):**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని తమ రాజకీయ అవసరాల కోసం వక్రీకరించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ నాయకులకు తగదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కొంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ పరిధిలో ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని, ఇళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చిన నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పుకోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. గత పాలకవర్గం కాలంలో ప్రతిపాదించిన పనులకే నిధులు విడుదలయ్యాయని, వాటిని కొత్తగా మంజూరైన ప్రత్యేక నిధులుగా చెప్పడం ద్వారా కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. యథా లీడర్... తథా క్యాడర్ అన్నట్లు రాష్ట్రస్థాయిలో అబద్ధపు హామీలతో మోసం చేసే కాంగ్రెస్ నేతల తీరును స్థానిక నాయకులు అనుసరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను అనవసర ఖర్చులకు వినియోగిస్తూ మౌలిక వసతుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పాలకులు, ఇప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత 11 ఏళ్లలో బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మౌలిక వసతుల అభివృద్ధికి వేల కోట్ల నిధులు ఖర్చు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. ఈ అభివృద్ధిని ఓర్చలేని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రత్యక్షంగా చర్చకు సిద్ధమని సవాలు విసిరిన బీఆర్ఎస్ నేతలు, గత పదేళ్లలో నిధులు ఎలా వచ్చాయో, అభివృద్ధి పనులు ఎలానే జరిగాయో ప్రజల ముందు ఉంచేందుకు సిద్ధమన్నారు. 12 కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులుగా తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, ఏ నిధుల కింద, ఎప్పటి లోగా పనులు చేపట్టారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ మధు యాదవ్, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మానుకుని, నియోజకవర్గ అభివృద్ధికి నిజమైన కృషి చేయాలని, బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

# విమానంలో ప్రయాణించేటప్పుడు
# ఇలాంటివి ధరించకూడదు?



ఈ రోజుల్లో చాలా మంది సుదూర ప్రయాణాల కోసం విమానంలో ప్రయాణిస్తారు. కొంతమంది ఇప్పటికే విమానంలో ప్రయాణించి ఉండవచ్చు. కొందరు మొదటిసారి ప్రయాణం చేస్తుంటారు. మీరు కూడా విమానంలో ప్రయాణించాలని ప్లాన్ చేస్తుంటే, మీ విమాన ప్రయాణంలో మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వస్తువులను ధరించడం సర్వసాధారణం. కానీ విమానంలో భద్రతా నియమాల ప్రకారం, అవి కొన్నిసార్లు సరైనవి కావు. విమానంలో ప్రయాణించేటప్పుడు ఈ ప్రయాణం సాధారణ ప్రయాణం కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. విమానం లోపల వాతావరణం చాలా నియంత్రిస్తారు. కానీ దానిలో కూడా కొన్ని సవాళ్లు ఉన్నాయి. అక్కడ గాలిలో తేమ తక్కువగా ఉన్నట్లుగా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అలాగే సీటింగ్ స్థలం కూడా పరిమితంగా ఉంటుంది. అందువల్ల ఫ్యాషన్ కోసం మాత్రమే కాకుండా, సౌకర్యం, భద్రత కోసం కూడా విమానంలో సరైన దుస్తులను ధరించడం చాలా ముఖ్యం. విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు చాలా బిగుతుగా లేదా మెరిసే దుస్తులను ధరించకూడదు. ఇది ప్రయాణంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కదలికలో సమస్యలను కలిగిస్తుంది. దీనితో పాటు, విమానంలో ప్రయాణించేటప్పుడు ఫ్లిప్-ఫ్లాప్స్, చెప్పులు లేదా హైహీల్స్ ధరించడం సరైనది కాదు. ఇవి అత్యవసర పరిస్థితుల్లో మీరు వేగంగా నడవకుండా లేదా పరిగెత్తకుండా నిరోధించవచ్చు. పాదాలకు సరైన రక్షణను అందించవు. కొన్నిసార్లు విమాన ప్రయాణంలో పాదాలు ఉబ్బుతాయి. అందుకే బిగుతుగా ఉండే బూట్లు ధరించకుండా ఉండండి. దుస్తులు, బూట్లు కాకుండా విమానంలో ప్రయాణించేటప్పుడు ఉపకరణాలు ధరించకుండా ఉండండి. ఇవి విమానాశ్రయ భద్రతలో సమస్యలను కలిగిస్తాయి. అలాగే విమాన ప్రయాణంలో కూడా తప్పిపోవచ్చు. విమానంలో ప్రయాణించేటప్పుడు సహజ బట్టతో తయారు చేసిన దుస్తులను ధరించండి. కాటన్, మెరినో ఉన్ని లేదా మోడల్ వంటివి. ఈ దుస్తులు చర్మానికి మంచివి, సౌకర్యవంతంగా ఉంటాయి. దీనితో పాటు విమానంలో ప్రయాణించేటప్పుడు పూర్తి దుస్తులు ధరించండి. ఇది మీ చర్మాన్ని వేడి వస్తువుల నుండి లేదా ఏదైనా అధిక ఉష్ణోగ్రత, స్థాయి నుండి సురక్షితంగా ఉంచుతుంది. అలాగే, లేయర్‌లలో ఉన్న బట్టలు తేలికపాటి లోపలి దుస్తులు, ఆపై వెచ్చని పొర, పైన తేలికపాటి జాకెట్ లేదా స్వెటర్ ధరించండి. దీనితో, ఉష్ణోగ్రత మారినప్పుడు మీరు సులభంగా మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోవచ్చు. మహిళలు ముఖ్యంగా విమాన ప్రయాణంలో స్కార్ఫ్ లేదా శాలువా తీసుకెళ్లాలి. మీరు దానిని దుప్పటిగా లేదా ప్రైవసీ కోసం ఉపయోగించవచ్చు. ఇవన్నీ కాకుండా కంప్రెషన్ సాక్స్ ధరించండి. మీ విమాన ప్రయాణం 3-4 గంటల కంటే ఎక్కువ ఉంటే లేదా మీకు ఏదైనా రక్త ప్రసరణ సమస్య ఉంటే ఈ సాక్స్, స్లిప్-ఆన్ షూస్ లేదా స్నీకర్స్ ధరించడం ఉత్తమం. ఇవి పాదాల వాపు, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీరు తేలికైన, సౌకర్యవంతమైన, పొరలుగా ఉన్న దుస్తులు ధరిస్తే ప్రయాణంలో మీరు మంచి అనుభూతి చెందడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో కూడా మీరు సురక్షితంగా ఉంటారని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గనున్నాయా?



పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి సూచించారు. ముడి చమురు ధరలు రాబోయే రెండు, మూడు నెలలు ప్రస్తుత స్థాయిలోనే ఉంటే, భారతదేశం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని ఆయన గురువారం అన్నారు. భారతదేశం వివిధ దేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన దగ్గర తగినంత చమురు ఉంది. ఇంధన భద్రత కోసం, భారతదేశం గతంలో కంటే ఎక్కువ దేశాల నుండి చమురు కొనుగోలు చేసే విధానంపై పనిచేస్తోందని అన్నారు. ఇదిలా ఉండగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి నెట్‌వర్క్‌ను గతంలో కంటే విస్తరించిందని పూరి అన్నారు. భారతదేశం ఇప్పుడు 27 దేశాల నుండి కాకుండా 40 దేశాల నుండి చమురును దిగుమతి చేసుకుంటోంది. చమురు మార్కెట్ వృద్ధిలో 16% భారతదేశం నుండే వచ్చిందని, కొన్ని నివేదికలు ఇది 25% వరకు పెరగవచ్చని చెబుతున్నాయి. రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధించే అమెరికా బెదిరింపుపై పూరి మాట్లాడుతూ, ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో రష్యా 10% వాటాను కలిగి ఉందని అన్నారు. రష్యా లేకపోతే చమురు ధర బ్యారెల్‌కు వి130 వరకు పెరిగేదని డేటా చూపిస్తుందన్నారు. టర్కీ, చైనా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్ కూడా రష్యా నుండి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేశాయన్నారు. గత వారం రష్యా నుండి ముడి చమురు కొనుగోలును కొనసాగించడం వల్ల ప్రపంచ ఇంధన ధరలు స్థిరంగా ఉండవచ్చని, లేకుంటే రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేసి ఉంటే ముడి చమురు ధర బ్యారెల్‌కు వి120-130కి చేరుకునేదని మంత్రి అన్నారు.

# భారత ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ..
# ఇంగ్లండ్ జట్టు మొత్తానికి జరిమానా!




క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా పరిగణించే అంతర్జాతీయ క్రికెట్ మండలి హద్దు మీరిన ఆటగాళ్లకు జరిమానాలు విధిస్తుంటుంది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు ఐసీసీ షాకిచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఓపెనర్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా వేసింది. అంతటితోనే సరిపెట్టకుండా ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాట్ సీవర్ బ్రంట్ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు కూడా భారీ ఫైన్ పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించింది ఐసీసీ.

జులై 17న బర్మింగ్‌హామ్‌లో జరిగిన వన్డేలో ప్రతికా మైదానంలో రెండుసార్లు ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించింది. 18వ ఓవర్లో సింగిల్ తీసే క్రమంలో ఇంగ్లండ్ బౌలర్ లారెన్ ఫిలెర్‌ను ఢీకొట్టింది. 36 పరుగుల వద్ద ఔటైనా ప్రతీకా కోపాన్ని నియంత్రించుకోలేక సోఫీ ఎకిల్‌స్టోన్‌తో వాగ్వాదానికి దిగింది. దాంతో, రెండు పర్యాయాలు ఐసీసీ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన విషయాన్ని మ్యాచ్ అనంతరం రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ సమయంలో భారత ఓపెనర్ తన పొరపాటును అంగీకరించింది. దాంతో, లెవల్ 1 తప్పిదంగా పరిగణించి ఆమెకు మ్యాచ్ ఫీజులో పది శాతం కోత.. ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

**దీప్తి, జెమీమా మెరుపులతో..**

ఇంగ్లండ్ పర్యటనలో తొలిసారి టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌పైనా గురి పెట్టింది. తొలి వన్డేలో 259 పరుగుల ఛేదనలో దీప్తి శర్మ (62 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(48)ల మెరుపులతో అద్భుత విజయంతో సిరీస్‌లో ముందంజ వేసింది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. జూన్ 19న లార్డ్స్ మైదానంలో జరుగబోయే రెండో మ్యాచ్‌లోనూ ఆతిథ్య జట్టును చిత్తు చేసి సిరీస్ పట్టేయాలనే కసితో ఉంది

# అతడికి రెస్ట్ ఏమి అవసరం లేదు.. రెండు టెస్టుల్లోనూ ఆడించండి




అండర్సన్-సచిన్ టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. లార్డ్స్ టెస్టులో గెలవాల్సిన మ్యాచ్‌లో మెన్ ఇన్ బ్లూ ఓడిపోవడంతో సిరీస్‌లో వెనకబడింది. ఈ క్రమంలో మాంచెస్టర్‌లో ఎలాగైనా గెలిచి మూడో టెస్టు ఓటమికి బదులు తీర్చుకోవాలని భారత జట్టు భావిస్తోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ భారత పేసర్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని టీమ్‌మెనెజ్‌మెంట్‌ను కుంబ్లే సూచించాడు. కాగా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఇంగ్లండ్ పర్యటనలో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని జట్టు సెలక్షన్ సమయంలోనే బీసీసీఐ సెలక్షన్ కమిటీ స్పష్టం చేశాడు. ఇందులో భాగంగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండు మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్నాడు. ఈ స్పీడ్ స్టార్ తిరిగి లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో ఆడాడు. ఇప్పుడు కీలకమైన నాలుగో టెస్టులో కూడా బుమ్రా ఆడాలని పలువురు మాజీలు డిమాండ్ చేస్తున్నారు. "ఇండియన్ టీమ్ మెనెజ్‌మెంట్‌లో నేను భాగమై ఉంటే బుమ్రాను కచ్చితంగా మాంచెస్టర్ టెస్టులో ఆడిస్తాను. ఎందుకంటే భారత జట్టుకు ఆ మ్యాచ్ చాలా కీలకం. ఒకవేళ ఈ మ్యాచ్‌లో భారత్ ఓడిపోతే సిరీస్ కథ ముగిసినట్లే. బుమ్రా నాలుగో టెస్టులోనూ కాదు ఆఖరి మ్యాచ్‌లో కూడా ఆడాలి. ముందే మూడు మ్యాచ్‌లు ఆడుతానని బుమ్రా చెప్పొండచ్చు. కానీ ఈ సిరీస్ తర్వాత అతడికి చాలా విశ్రాంతి లభిస్తోంది. కాబట్టి మిగిలిన రెం?డు మ్యాచ్‌లలో కూడా బుమ్రా కచ్చితంగా ఆడాలి. అతడికి మరింత విశ్రాంతి ఇవ్వాలనుకుంటే, స్వదేశంలో జరిగే సిరీస్‌లకు పక్కనపెట్టండి".

## ఇసుక డాంపుచేసిన వ్యక్తుల పై కేసు నమోదు

అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్ యస్.ఐ వెంకట్ రెడ్డి



జులై:18:( మీ వార్త:తుంగతుర్తి)

:యాదాద్రి భువనగిరి:: జిల్లా: అడ్డగూడూరు: అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డికి నమ్మదగిన సమాచారం ప్రకారం , హెడ్ కానిస్టేబుల్ ఓ. వెంకన్న, అందుబాటులో ఉన్న ఫోర్సుతో పాటు చిరగూడూరు గ్రామానికి రాత్రి 08.00 గంటల సమయంలో చిర్రగూడూరు గ్రామంలోని కూటికంటి రమేష్ ఇంటి వద్ద వెళ్లి చూడగా! అక్కడ ఇసుక డంప్ చేసి అక్రమంగా తరలించడానికి ప్రయత్నస్తున్న వ్యక్తి ని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు A-1 ద్వారా పేర్లు పెట్టారు) బండి సాయి కుమార్ S/o చంద్రయ్య, వయస్సు 25 సంవత్సరాలు, కులం గౌడ్, చిర్రగూడూరు గ్రామం, అడ్డగూడూరు మండలం పేర్కొన్నరు. పై వ్యక్తి చిర్రగూడూరు గ్రామ శివార్లలోని బిక్కేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతి మరియు లైసెన్స్ లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నామని మరియు డంప్ చేస్తున్నామని వారు చుట్టుపక్కల గ్రామాలకు ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీసులు పైన పేర్కొన్న 24 టన్నుల ఇసుక డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ వారు నిందితుడిని అదుపులోకి తీసుకుని రాత్రి 11:30 గంటలకు P.S. కి తీసుకువచ్చి, అడ్డగూడూరు-PS యొక్క సూ-మోటో కేసు నమోదు చేశారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు




రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను తిరుమలగిరి మండల బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా జగదీశ్వర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ తో పాటుసూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ నరోత్తం రెడ్డి బర్ల వెంకన్న దూపటి రవీందర్ దయా యాదవ్ మోడెపు సురేందర్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మండలంలోని పాఠశాలలను హాస్టల్స్ ను తనిఖీ చేసిన తహసిల్దార్





జులై:18:( మీ వార్తా:తుంగతుర్తి)

: తిరుమలగిరి: గౌరవ జిల్లా కాలెక్టర్ సూర్యాపేట వారి ఆదేశాలు మేరకు తిరుమలగిరి మండలంలోని కస్తూరి బా గాంధీ విద్యాలయం మరియు మోడల్ స్కూల్ అనంతారం ల లో హాస్టల్స్ తిరుమలగిరి తహసీల్దార్ బి హరిప్రసాద్ తనిఖీ చేశారు కంప్లైంట్ బాక్స్ పిర్యాదుల పెట్టె మరియు మెనూ ప్రకారం భోజనాలు నాణ్యమైన మరియు పరిసరాల పరిశుభ్రర్త పాటించాలని విద్యార్థులకు బోధన సక్రమంగా భోదించాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని మెస్ కమిటీ కి కొనుగోలు మరియు రోజువారీ వాడుతున్న సరుకుల వివరాలు తెలియ పరిచి రిజిస్టర్ లో సంతకాలు తీసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమామంలో మండల విద్యాధికారి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512